


## కమిటీ అంగీకరించిన అంశాలను అమలు చేయాలి

**-ఆర్టీసీ ఖమ్మం డిపో వద్ద ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా**

**-రాష్ట్ర నేతలు గడ్డం లింగమూర్తి,పిట్టల సుధాకర్ డిమాండ్**

**టీ మీడియా,జులై27, ఖమ్మం;** ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ల కమిటీ అంగీకరించిన అంశాలను వెంటనే అమలు చేయాలని, పెంచిన అలవెన్సు లను అమలు చేయాలని,పని భారం తగ్గించాలని,ఆర్టీసీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని స్టాఫ్ అండ్

3లో

Digital, tmedia.net.in

# టీ-మీడియా

ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
సామాజికం.. ప్రజల పక్షం...

TMEDIA
11వ వార్షికోత్సవం ★ 2016 - 2026 ★
మీ ఆదరణ... మా ప్రేరణ... ధన్యవాదాలు!

సంపుటి : 200
సంచిక : 308
పేజీలు : 3

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

మంగళవారం, జులై 28, 2026

# పుట్టగొడుగుల్లా ఫంక్షన్ హాళ్లు




## - నిబంధనలకు విరుద్ధంగా నిర్వహణ

**-పార్కింగ్, అగ్నిప్రమాద నివారణ ఏర్పాట్లు కరువు**

**టి మీడియా, జూలై 27, ఖమ్మం బ్యూరో:**ఖమ్మం నగరంలో పుట్టగొడుగుల్లా ఫంక్షన్ హాళ్లు వెలుస్తున్నాయి. నివాస గృహాలు, వాణిజ్య సముదాయాలను కూడా ఫంక్షన్ హాళ్లుగా మార్చి, నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. వీటిలో అగ్నిమాపక శాఖ అనుమతులు, పార్కింగ్ సౌకర్యం, ఫుడ్ లైసెన్సులు లేకుండానే నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. కనీస భద్రతా చర్యలతో పాటు దివ్యాంగుల కోసం అవసరమైన ర్యాంపులు వంటి సౌకర్యాలు కూడా లేవు. అయినప్పటికీ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడం వెనుక కారణాలేమిటనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ఖమ్మం నగరంలోని మామిళ్లగూడెంలో రవి స్వీట్స్ భవనం అయితే ఇందులోని ఒక అంతస్తులో అనుమతి లేని ఇంటర్నేషనల్ స్కూల్ నిర్వహిస్తుండగా, అదే భవనంలో ఫంక్షన్ హాల్ కూడా నడుపుతున్నట్లు సమాచారం. పక్కనే మరో కొత్త భవనంలో మరో ఫంక్షన్ హాల్ నిర్వహిస్తున్నారు. అంటే రెండు ఫంక్షన్ హాళ్ల మధ్య చిన్నారులు చదివే పాఠశాల ఉండటం ఆందోళన కలిగిస్తోంది.ఇలాంటి నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ఫంక్షన్ హాళ్లు ఖమ్మం నగరంలో 50కి పైగా ఉన్నట్లు సమాచారం. సాధారణంగా నెలకు రూ.10 వేల లోపు అద్దె వచ్చే భవనాలను రోజువారీ అద్దెకు ఫంక్షన్ హాళ్లుగా మార్చి, ఒక్కో కార్యక్రమానికి రూ.10 వేల వరకు వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

వివరాలను పరిశీలిస్తే...ఖమ్మం నగరంలో ఫంక్షన్ హాళ్ల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. వివాహాలు, శుభకార్యాలు, సమావేశాల కోసం అవసరానికి మించి కొత్త ఫంక్షన్ హాళ్లు వెలుస్తున్నప్పటికీ, వాటి నిర్వహణలో ప్రభుత్వ నిబంధనలు అమలవుతున్నాయా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సంబంధిత శాఖల పర్యవేక్షణ లేకపోవడంతో అనేక ఫంక్షన్ హాళ్లు నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.

టీ మీడియా పరిశీలనలో కొన్ని ఆందోళనకర అంశాలు వెలుగుచూశాయి. ఒక ఫంక్షన్ హాల్ ఇరిగేషన్ కాలువను ఆక్రమించి నిర్మించగా, మరొకటి విద్యార్థులు చదువుకునే కిడ్స్ స్కూల్ క్యాంపస్‌లోనే నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. ప్రజల భద్రతకు సంబంధించిన అనేక నిబంధనలు కాగితాలకే పరిమితమయ్యాయని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**కనిపించని భద్రతా ప్రమాణాలు**

అనేక ఫంక్షన్ హాళ్లలో ఈ క్రింది సౌకర్యాలు, అనుమతులు లేకపోయినా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది.

ఫైర్ ఎన్‌ఓసీ ,అతిథుల సంఖ్యకు సరిపడా పార్కింగ్,అత్యవసర నిష్క్రమణ మార్గాలు ,వంటశాల భద్రతా ప్రమాణాలు,జీఎస్‌టీపే నమోదు,

ట్రేడ్ లైసెన్స్కార్మిక చట్టాల అమలు,మహిళలు, పురుషులకు వేర్వేరు మరుగుదొడ్లు,దివ్యాంగులకు అనుకూల సౌకర్యాలు,

**అధికారుల తనిఖీలు ఎక్కడ?**

మున్సిపల్, ఫైర్, రెవెన్యూ, కార్మిక శాఖలు నిరంతర తనిఖీలు నిర్వహించాల్సి ఉన్నప్పటికీ, నగరంలో చాలా ఫంక్షన్ హాళ్లు ఎలాంటి పర్యవేక్షణ లేకుండానే కొనసాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రతి కార్యక్రమానికి వందలాది మంది హాజరవుతున్నా భద్రతా ప్రమాణాలు అమలవుతున్నాయా లేదా అనే అంశంపై అధికారులు దృష్టి సారించడం లేదని అంటున్నారు.

**ప్రజల ప్రాణాలకు ముప్పు?**

అగ్నిప్రమాదం, తొక్కిసలాట లేదా ఇతర అత్యవసర పరిస్థితులు తలెత్తితే తగిన నిష్క్రమణ మార్గాలు లేకపోవడం వల్ల భారీ ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని భద్రతా నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా స్కూల్ ప్రాంగణాల్లో ఫంక్షన్ హాళ్ల నిర్వహణ విద్యార్థుల భద్రతపైనా ప్రశ్నలు లేవనెత్తుతోంది.

**విద్యార్థుల భద్రతకు ముప్పు**

విద్యాసంస్థలు విద్యాబోధన కోసం ఏర్పాటు చేయబడిన ప్రదేశాలు. అయితే కొన్ని ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు తమ క్యాంపస్‌లను ఫంక్షన్ హాళ్లుగా మార్చి వాణిజ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. వేలాది మంది ఒకేసారి రావడం వల్ల విద్యార్థుల భద్రత, ట్రాఫిక్ సమస్యలు, పారిశుద్ధ్యం వంటి అంశాలు ప్రశ్నార్థకంగా మారుతున్నాయి.

**నగరవాసులు డిమాండ్**

ఇరిగేషన్ కాలువను ఆక్రమించి ఫంక్షన్ హాల్ నిర్వహణకు అనుమతి ఎవరు ఇచ్చారు?స్కూల్ క్యాంపస్‌లో ఫంక్షన్ హాల్ నిర్వహణ చట్టబద్ధమేనా?భద్రతా ప్రమాణాలు లేకుండా కార్యక్రమాలు నిర్వహించడంపై చర్యలు ఎందుకు లేవు?మున్సిపల్, ఫైర్, కార్మిక శాఖలు తనిఖీలు ఎప్పుడు చేపడతాయి?

ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ నిబంధనలకు విరుద్ధంగా




నడుస్తున్న ఫంక్షన్ హాళ్లపై సంబంధిత శాఖలు వెంటనే సమగ్ర తనిఖీలు నిర్వహించి, చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని నగరవాసులు కోరుతున్నారు.ఖమ్మం నగరంలోని అన్ని ఫంక్షన్ హాళ్లపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలి.ఆక్రమణలపై విచారణ జరపాలి.స్కూల్ క్యాంపస్‌లలో జరుగుతున్న వాణిజ్య కార్యకలాపాలను పరిశీలించాలి.నిబంధనలు ఉల్లంఘించిన హాళ్లపై చర్యలు తీసుకోవాలి.భద్రతా ప్రమాణాలు అమలు చేసిన తర్వాతే కార్యకలాపాలకు అనుమతి ఇవ్వాలి.తనిఖీ నివేదికలను ప్రజలకు అందుబాటులో ఉంచాలి.

3లో

# త్రాగునీటి అవసరాలకు గోదావరి జలాలు...

**-డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

**టీ మీడియా,జులై24,ఖమ్మం**: రాష్ట్రంలో నెలకొన్న 'ఎల్ నినో' తీవ్ర వాతావరణ పరిస్థితుల వల్ల ఖమ్మం జిల్లా ప్రజలు తాగునీటి ఎద్దడి ఎదుర్కొకుండా ప్రజా ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టిందని రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. భద్రాచలం వద్ద సీతారామ ప్రాజెక్టు నుంచి గోదావరి జలాలను తాగునీటి అవసరాల కోసం ఖమ్మం జిల్లాకు అందిస్తోందని ఆయన అన్నారు. రెండు రోజులుగా నీటిని తరలిస్తున్న గోదావరి జలాలను డిప్యూటీ సీఎం భట్టి శుక్రవారం సాయంత్రం ఏన్కూర్ నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎడమ కాలువ రెడ్డిగూడెం వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. ఎల్ నినో ప్రభావం ఎంత ఉన్నప్పటికీ, జిల్లాలో ఏ ఒక్క గ్రామంలోనూ తాగునీటి సమస్య తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు ఉపముఖ్యమంత్రి దిశా నిర్దేశం దిశానిర్దేశం చేశారు.ఏన్కూర్ రెగ్యులేటర్ వద్ద నాగార్జునసాగర్ కాలువలోకి సీతారామ ఎత్తిపోతల పథకం నీటి పంపిణీ ప్రక్రియ వేగవంతంగా సాగుతోంది. సీతారామ ప్రాజెక్టు నుంచి సుమారు 1,500 క్యూసెక్కుల గోదావరి నీటిని ఏన్కూర్ రెగ్యులేటర్ వద్దకు తీసుకువచ్చి, అక్కడి నుంచి ఎన్ఎస్పీ కాలువ ద్వారా పలు చెరువులకు, ప్రాజెక్టులకు నీటిని తరలింపు జరుగుతోంది.ఏన్కూర్ రెగ్యులేటర్ నుంచి ఎన్ఎస్పీ కాలువ ద్వారా దిగువ వైపునకు 1,000 క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోంది. ఈ నీరు సుమారు 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న లంకా సాగర్ ప్రాజెక్టు వరకు వెళుతుంది. రెగ్యులేటర్ నుంచి ఎన్ఎస్పీ కాలువ ద్వారా పైభాగంలో ఉన్న ప్రాంతాలకు 500 క్యూసెక్కుల నీటిని మళ్లిస్తున్నారు. ఇందులో



250 క్యూసెక్కుల నీటిని వైరా రిజర్వాయర్‌కు మళ్లించడం జరుగుతోంది. మిగిలిన 250 క్యూసెక్కుల నీటిని పరిధిలోని చెరువులకు విడుదల చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, రాష్ట్ర హస్త కళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.






## టీడీపీ ఇంటింట ప్రచారం.

**టీ.మీడియా,జూలై27,చింతూరు:**రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేసే లక్ష్యంతో చింతూరు మండలంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ నారా లోకేష్ , రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు శ్రీ పల్లా శ్రీనివాసరావు , రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీష దేవి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు టీడీపీ చింతూరు మండల అధ్యక్షులు ఎం.డి. జమాల్ ఖాన్ తెలిపారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. ప్రభుత్వ సేవలు ప్రతి అర్హులైన లబ్ధిదారునికి చేరేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని జమాల్ ఖాన్ సూచించారు.ఈ సమావేశంలో కూటమి మాజీ మండల అధ్యక్షులు ఇళ్ళ చిన్నారెడ్డి,కార్యదర్శి వెంకటేశ్వర్లు,క్లస్టర్ ఇంచార్జ్ నరసింహారావు నాయకులు తీగల కవిత, సతీష్, నాగేశ్వరావు, చిట్టిబాబు, లక్ష్మయ్య, కట్ట శంకర్, సత్యవతి, ముత్యాల శ్రీరామ్, రామారావు, కుంజా బాలకృష్ణ, సావిత్రి, మంగవేణి, సోడే శ్రీను, శీలం తమ్మయ్య, సత్యనారాయణ, తుర్రం చిన్న ముత్తయ్య, దుర్గారావు, లక్ష్మణ్, సాల్మన్ రాజు, సతీష్, మండల కమిటీ సభ్యులు, క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిట్ అధ్యక్షులు, బూత్ కమిటీ సభ్యులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## కాంగ్రెస్ సీనియర్ నేతకు ఎమ్మెల్యే ఘన నివాళి

**టి మీడియా , జూలై 27 , ములుగు :** ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత దంతులూరి విశ్వనాథ ప్రసాదరాజు (60) గుండెపోటుతో మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు సందర్శించి కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి, పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.
దంతులూరి విశ్వనాథ ప్రసాదరాజు మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలను సమన్వయం చేస్తూ మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి విశేషంగా కృషి చేశారని, ఆయన సేవలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ నాయకుడు ఇరుసవడ్ల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకుడు కాకర్లపూడి విక్రాంత్, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని అంతిమయాత్రలో నివాళులర్పించారు.

## ఎమ్మెల్యే ను కలిసిన ఇట్ట శ్రీనివాసరావు

**టీ మీడియా, జూలై 27 ,కామేపల్లి:** కామేపల్లి మండల సర్పంచుల సంఘం నూతన అధ్యక్షుడిగా నియమితులైన ఇట్ట శ్రీనివాసరావు, కోయగూడెంలోని గౌరవ శాసనసభ్యులు శ్రీ కోరం కనకయ్యను వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి ఆశీస్సులు తీసుకున్నారు.అనంతరం ఎమ్మెల్యే కనకయ్య గారు ఇట్ట శ్రీనివాసరావుకు శుభాకాంక్షలు తెలుపుతూ, సంఘ అభివృద్ధికి కృషి చేసి మండల ప్రజల అభిమానాన్ని పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాళ్లగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు నల్లమోతు వెంకట నరసయ్య, తోటకూర శీను, హెచ్. బ్రహ్మం, కొనకంచి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టం చేయాలి

**14 రకాల నిత్యావసర వస్తువుల పంపిణీకి వ్యకాస డిమాండ్**

**ప్రజావాణిలో తహసీల్దార్‌కు వినతిపత్రం**

**టీ మీడియా,జూలై27,సింగరేణి(కారేపల్లి):**ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేసి చౌక ధరల దుకాణాల ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువులను ప్రజలకు అందించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (వ్యకాస) జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.సోమవారం సింగరేణి తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన మండల ప్రజావాణిలో తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లుకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో పేద,మధ్యతరగతి ప్రజలకు చౌక ధరల దుకాణాల ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువులను సరఫరా చేయాలని కోరారు.అంత్యోదయ అన్న యోజన (ఏఏవై) కార్డుదారులకు గతంలో మాదిరిగానే 35 కిలోల బియ్యాన్ని కొనసాగించాలని,సభ్యుల సంఖ్య ఆధారంగా 7 కిలోల చొప్పున బియ్యం పంపిణీ చేసే విధానాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఏఏవై కార్డుదారులు అనేక సంక్షేమ పథకాలకు అర్హులుగా గుర్తింపు పొందే అవకాశం ఉండేదని,ప్రస్తుతం బియ్యం కోటా తగ్గించడం వల్ల ఆ కార్డుల ప్రాధాన్యం దెబ్బతింటోందని అన్నారు.దీని వల్ల నిజమైన పేదలు సంక్షేమ పథకాల ప్రయోజనాలకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న సవరణలు గ్రామీణ పేదల ఉపాధి అవకాశాలను దెబ్బతీసేలా



ఉన్నాయని విమర్శించారు.ప్రజా పంపిణీ వ్యవస్థను బలహీనపరిచే చర్యలు,ఉపాధి హామీ చట్టంలో మార్పులను కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు.లేకపోతే ప్రజలను చైతన్యవంతం చేసి ప్రజాసంఘాలతో కలిసి ఐక్య పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వ్యకాస్ నాయకులు కేసగాని ఉపేందర్, బానోత్ బన్సీలాల్,ఎజ్జు రత్నం,కరపటి సీతారాములు,ఎండి ఇస్మాయిల్,తుమోజు రామ్మూర్తి,దార్ల బాబు,పాసిన్ని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## ప్రత్యామ్నాయసాగుతో నీటి వనరులను పరిరక్షించాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**టీ మీడియా,జులై27,మధిర** : ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు అధిక నీటి అవసరమయ్యే పంటలకు బదులుగా తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసి నీటి వనరులను సంరక్షించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సూచించారు.సోమవారం మధిర మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన రైతు విత్తన మేళాను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూలి ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం లోటు ఏర్పడటంతో భూగర్భ జలాలు తగ్గుముఖం పట్టాయని, ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు కూడా క్రమంగా తగ్గుతున్నందున రైతులు సాగు ప్రణాళికలో మార్పులు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వరి వంటి అధిక నీటి అవసరమయ్యే పంటలకు బదులుగా కంది, పెసర, మినుములు, జొన్న, సజ్జలు, కూరగాయలు వంటి తక్కువ నీటితో సాగయ్యే పంటలను సాగు చేయాలని సూచించారు.రైతులకు అవసరమైన ప్రత్యామ్నాయ పంటల విత్తనాలు సులభంగా అందుబాటులో ఉండేలా జూలై 27 నుండి 29 వరకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని 21 రైతు వేదికల్లో విత్తన మేళాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ప్రతి మండలానికి ఒక రైతు వేదిక చొప్పున ఈ మేళాలను నిర్వహిస్తున్నామని, రైతులు తమకు సమీపంలోని రైతు వేదికను సందర్శించి నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేసి సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**సమృద్ధిగా యూరియా నిల్వలు**

వానాకాలం-2026 సీజన్‌కు ఖమ్మం జిల్లాకు మొత్తం 35,267 మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించబడిందని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో ప్రైవేట్ డీలర్ల వద్ద 231.77 మెట్రిక్ టన్నులు (5,150 బస్తాలు), సహకార సంఘాల వద్ద 2,292.25 మెట్రిక్ టన్నులు (50,938 బస్తాలు), మార్క్‌ఫెడ్ ఖమ్మం వద్ద 3,153.96 మెట్రిక్ టన్నులు (70,088 బస్తాలు), సీఆర్‌పీ కమిషనర్ రిజర్వ్ పూల్‌లో 7,698.355 మెట్రిక్ టన్నులు (1,71,074 బస్తాలు), కంపెనీ గోదాముల్లో 991 మెట్రిక్ టన్నులు (22,022 బస్తాలు) అందుబాటులో ఉన్నాయని వివరించారు. మొత్తం 3,19,272 యూరియా బస్తాలు జిల్లాలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.జిల్లాలో ఇప్పటివరకు యూరియా యాప్ ద్వారా 1,27,377 మంది రైతులు 3,90,762 బస్తాలను బుక్ చేసుకోగా, అందులో 3,52,172 బస్తాలను కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఖమ్మం జిల్లాలో ఎటువంటి యూరియా కొరత లేదని, రైతులు అనవసర ఆందోళన చెందకుండా తమ సమీపంలోని సహకార సంఘాలు, ఎరువుల విక్రయ కేంద్రాల నుంచి అవసరమైన యూరియాను కొనుగోలు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.
ఈ కార్యక్రమంలో మధిర వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ బండారు నరసింహారావు, సిపిఓ శ్రీనివాస్, వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.




## ఆగస్టు 10 జైల్ భరోను జయప్రదం చేయండి

**సీపీఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు**

**టీ మీడియా,జులై27,సింగరేణి(కారేపల్లి):** కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక,రైతు,ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఆగస్టు 10న నిర్వహించే జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.సోమవారం కారేపల్లిలో రేగళ్ల మంగయ్య అధ్యక్షతన జరిగిన సీపీఎం సింగరేణి మండల కమిటీ,శాఖ కార్యదర్శుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేసి,పాత 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.కార్మికుల హక్కులను కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా బలహీనపరుస్తున్నారని విమర్శించారు.ఉపాధి హామీ చట్టంలో మార్పులు చేసి గ్రామీణ పేదల ఉపాధికి గండికొడుతున్నారని,రైతులకు చట్టబద్ధ కనీస మద్దతు ధర కల్పించడంలో కేంద్రం విఫలమైందని ఆరోపించారు.వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించే ప్రతిపాదన రైతులపై అదనపు భారంగా మారుతుందని అన్నారు.ఈ సమావేశంలో సీపీఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం,మండల ఇన్‌చార్జ్ కొండబోయిన నాగేశ్వరరావు,మండల కార్యదర్శి కే.నరేంద్ర, డివిజన్ కమిటీ సభ్యులు,మండల కమిటీ సభ్యులు,శాఖ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టగొడుగుల్లా ఫంక్షన్ హాళ్లు

**ప్రభుత్వానికి పన్నులు చెల్లిస్తున్నారా?**

ఫంక్షన్ హాళ్లు భారీ ఆదాయం పొందుతున్నప్పటికీ,జీఎస్‌టీఏ నమోదు ఉందా?ట్రేడ్ లైసెన్స్ తీసుకున్నారా?కమర్షియల్ విద్యుత్ కనెక్షన్ ఉందా?ప్రాపర్టీ ట్యాక్స్ కమర్షియల్ రేట్ల ప్రకారం చెల్లిస్తున్నారా?కార్మికులకు ఈఎస్ఐ, ఈపీఎఫ్ అమలు చేస్తున్నారా?అనే ప్రశ్నలకు స్పష్టత అవసరమని ప్రజలు కోరుతున్నారు.

## కమిటీ అంగీకరించిన అంశాలను అమలు చేయాలి

వర్కర్స్ ఫెడరేషన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ గడ్డం లింగమూర్తి,రాష్ట్ర కార్యదర్శి పిట్టల సుధాకర్ లు డిమాండ్ చేశారు. సోమవారం ఉదయం రాష్ట్ర వ్యాప్త ఆందోళనలో భాగంగా ఖమ్మం డిపో వద్ద ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ ఎఫ్ (సిఐటియు అనుబంధం) ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం జరిగింది.ఆర్టీసీ యాజమాన్యం అంగీకరించి అంశాలను వెంటనే అమలు చేయాలని పనిభారం తగ్గించాలని,రిటైర్డ్ ఉద్యోగుల బకాయలు వెంటనే చెల్లించాలని,కార్మిక ఐక్యత వర్ధిల్లాలని కార్మికులు నినదించారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించడం సంతోషకరమని వెంటనే కార్మికులతో చేసిన చర్చలు అంగీకరించి అంశాలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఆర్టీసీ కార్మికులు చాలా కాలం నుండి ఇబ్బందుల్లో ఉన్నారని అందువల్ల సమస్యలు పరిష్కరించడం ద్వారా ఆర్టీసీలో ప్రశాంతత నెలకొల్పాలని ఆయన కోరారు.

**డిపో మేనేజర్ కు విజ్ఞాపన పత్రం అందజేత**

డిపో వద్ద ధర్నా నిర్వహించిన అనంతరం డిపో కార్యదర్శి గుగ్గిళ్ల రోశయ్య ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఖమ్మం డిపో మేనేజర్ శివప్రసాద్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ ఎస్ డబ్ల్యూ ఎఫ్ రీజినల్ కమిటీ ఉపాధ్యక్షులు వి. రమేష్,ప్రచార కార్యదర్శి తోకల బాబు,రీజియన్ మహిళా కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ డి.సరిత,డిపో కమిటీ ఉపాధ్యక్షులు జి.బాబు,ప్రచార కార్యదర్శి చెరుకూరి రామకృష్ణ (ఆర్కే నాయుడు) కోశాధికారి గడ్డం అయోధ్య నాయకులు కత్తి కాంతారావు,కీసర అశోక్ రెడ్డి యాదగిరి రావు,కోటి,జ్యోతి,విజయలక్ష్మి, సీతమ్మ,మాధవి,శిరీష రాణి, సునీత,సిరిపురం సీతారామయ్య, ఎ.శ్రీనివాస్ ఎన్విచారి, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు ఆకుతోట శ్రీనివాసరావు,రంగా రామారావు తదితరులు పాల్గొన్నారు.